క్లుప్తంగా

సంక్షేమం, అభివృద్ధిని చూసి ఓటెయ్యండి



ఓటడుగుతున్న కంగాటి రామ్మోహన్ రెడ్డి, బొమ్మన రవిరెడ్డి తదితరులు

వెల్దుర్తి(కృష్ణగిరి): వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, గ్రామ గ్రామన చేసిన అభివృద్ధిని చూసి ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తకు ఓటెయ్యాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు కంగాటి రామ్మోహన్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి కోరారు. సోమవారం వారు మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుంకన్న, సర్పంచ్ ముత్యాల శైలజ, నాయకులు బొమ్మన పెద్దిరెడ్డి, వెంకట్‌నాయుడు, బాలాజీ, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

20 మంది వలంటీర్ల రాజీనామా

పత్తికొండ రూరల్ : మండల పరిధిలోని దూదేకొండ గ్రామపంచాయతీ పరిధిలోని, జివరాళ్లమల తండాకు చెందిన ఇద్దరు, దూదేకొండ 18 మంది వలంటీర్లు సోమవారం స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా పత్రాలను పత్తికొండ ఎంపీడీఓ రామారావుకు అందజేశారు.

ఓటెత్తిన ఉద్యోగులు



పత్తికొండలో ఓటు వేసేందుకు క్యూలైన్‌లో నిల్చున్న ఉద్యోగులు

పత్తికొండ రూరల్ : ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులు సోమవారం తమ పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో పత్తికొండలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్‌లో ఏర్పాటుచేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటల వరకు ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సుమారు 1500 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఉండగా 573 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి నీలపు రామలక్ష్మి తెలిపారు. హోం ఓటింగ్‌లో 118మంది వయోవృద్ధులు ఉండగా 50మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు వెల్లడించారు. మంగళ, బుధవారాల్లో కూడా పోలింగ్ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు.

వలంటీర్ల రాజీనామా

ఆలూరు రూరల్: మండలంలోని కాత్రికి గ్రామానికి చెందిన ఆరుగురు వలంటీర్లు వ్యక్తిగత కారణాలతో రాజీనామాలు చేశారు. సోమవారం ఎంపీడీఓ నరేంద్ర కుమార్‌కు తమ రాజీనామా పత్రాలను అందజేశారు. రామకృష్ణ, కృష్ణ, మౌనేష్ ఆచారి,సురేష్,లోకేష్, శ్రీలత రాజీనామ చేసినట్లు చెప్పారు.

ఉపాధి పనులు సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న సుంకుర ఉమాదేవి

ఆస్పరి: ఉపాధి పనులను సద్వినియోగం చేసుకునేలా సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు కూలీలకు అవగాహన కల్పించాలని ఎంపీపీ సుంకుర ఉమాదేవి సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఉపాధి పనులు చేసిన వెంటనే కూలీలకు వేతనాలు ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. మంచి నీటి సమస్య ఉన్న గ్రామాల జాబితా జిల్లా ఉన్నతాధికారులకు పంపిస్తున్నామని చెప్పారు. వైద్యం, విద్యుత్, అంగన్‌వాడీ, ఎన్‌ఆర్‌ఈజీఎస్ తదితర శాఖల పనితీరు గురించి అధికారులు వివరించారు. ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఈఓఆర్‌డీ సూర్య నరసింహారెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రచారం

హొళగుంద: కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అరకట్ల నవీన్ కిశోర్ సోమవారం మండల కేంద్రంతో పాటు పెద్దగోనెహాళ్, హెబ్బటం, ఎండీ హళ్లి, ఇంగళదహాళ్ తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. సీపీఐ, సీపీఎం మండల కార్యదర్శులు పెద్యాట మారెప్ప, వెంకటేశ్వర్లు ఏఐటీయూసీ, సీఐటీయూ, రైతు సంఘం నాయకులు నాగరాజు, రంగన్న, రామాంజనేయులు, కృష్ణ, సలాం తదితరులతో కలిసి ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని కోరారు.

నిత్యావసర సరుకుల అందజేత

హొళగుంద: మార్లమడికి, హొళగుంద తదితర గ్రామాలకు చెందిన అనాథ వృద్ధులు, దివ్యాంగులకు సోమవారం స్వచ్ఛంద సంస్థ సభ్యులు నిత్యావసరకులకు పంపిణీ చేశారు. ఆదోనికి చెందిన వివేకనంద సేవా సంస్థ అధ్యక్ష, ఉపాధ్యక్షులు మూర్తి, ప్రకాష్, భారత్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సిద్ధార్థగౌడ్ ఆధ్వర్యంలో సభ్యులు రవికాంత్, శ్రీధర్‌శెట్టి, మల్లికార్జున, మహేశ్ తదితరులు సరుకులను అందజేశారు.

మీ ఆడబిడ్డను మరోసారి ఆశీర్వదించండి

- ఊరూవాడా జగనన్నకు మద్దతుగా నిలవాలి
- గతంలో కంటే అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- గ్రామాల్లో ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి విస్తృత ప్రచారం



చక్రాళ్లలో రోడ్‌షో నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి, పార్టీ శ్రేణులు

పత్తికొండ రూరల్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ సారధి జగనన్న పాలనలో ప్రజా సేవకురాలిగా గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించిన మీ ఆడబిడ్డను మరోసారి ఆశీర్వదించి గతంలో కంటే అత్యధిక మెజారిటీ ఇవ్వాలని ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి అన్నారు. సోమవారం పత్తికొండ మండల పరిధిలోని కోతిరాళ్ల, కనకదిన్నె, కొత్తపల్లి, చక్రాళ్ల గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కంగాటి శ్రీదేవికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలవర్షం కురిపిస్తూ గ్రామ గ్రామాన అపూర్వ స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆమె పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి గత ప్రభుత్వానికి, ప్రస్తుత మనందరి ప్రభుత్వానికి మధ్యన తేడా గమనించాలని, ఎమ్మెల్యే, ఎంపీ రెండింటికి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. అన్ని గ్రామాల్లో ప్రతి కుటుంబానికి మంచి చేశామని ఓటు అడిగే హక్కు తమకే ఉందన్నారు. గతంలో కేఈ కృష్ణమూర్తి డిప్యూటీ సీఎంగా ఉన్నా గ్రామాలకు చేసిందేమీ లేదని గుర్తు చేశారు.

బూటకపు హామీల చంద్రబాబును ప్రజలు నమ్మరు

ఎన్నికలొచ్చినప్పుడు మాత్రమే గ్రామాలకు వచ్చి హడావుడి చేసే టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మవద్దని ఎమ్మెల్యే శ్రీదేవి న్నారు. ఓట్ల కోసం కోటలు దాటేలా మాటలు చెప్పే పచ్చపార్టీ నేతలకు అలవాటైపోయిందన్నారు. గడపగడపకూ సంక్షేమాన్ని ఇంటిముంగిటకే అందించి, ప్రజలు, రైతన్నల సమస్యలను గ్రామాల్లోనే పరిష్కరించేందుకు సచివాలయాలు, ఆర్‌బీకే, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. మనబడినాడు–నేడుతో ప్రభుత్వ బడుల రూపురేఖలు మార్చడం జరిగిందన్నారు. అంతేకాకుండా సీసీ రోడ్లు, తాగునీరు శాశ్వత పరిష్కారానికి కృషి చేశామని చెప్పారు. కార్యక్రమంలో కోతిరాళ్ల సర్పంచు అంజినయ్య, ఉపసర్పంచు నాగరాజు, చక్రాళ్ల సర్పంచు శ్రీరాములు, గ్రామాల నాయకులు కృష్ణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తిరుమలరెడ్డి, కనకదిన్నె గొల్లరామాంజినేయులు, వడ్డే హనుమంతు, రంగప్ప, పెద్దగిడ్డయ్య, పింజరి హుసేని, వైస్ ఎంపీపీ బలరాముడు, వైఎస్సార్‌సీపీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు భాస్కర్‌నాయక్, ఎంపీటీసీ నీలకంఠ, మాజీ ఉపసర్పంచు జయచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కోతిరాళ్ల గ్రామం వద్ద ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

పత్తికొండలో ఇంటింటి ప్రచారం

పత్తికొండ రూరల్ : పత్తికొండలోని ఎస్సీకాలనీ, చింతకాయలవీధి, టీచర్స్ కాలనీల్లో సోమవారం ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ముందుగా పోచిమిరెడ్డి సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు పి.మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. గ్రామదేవతలు అంకాలమ్మ, బంగారమ్మలను దర్శించుకున్న అనంతరం ఫ్యాన్‌గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు.



ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న విరూపాక్షి

సంక్షేమ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించండి



ప్రజలకు అభివాదం చేస్తున్న విరూపాక్షి

దేవనకొండ: సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు మరోసారి పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.విరూపాక్షి కోరారు. సోమవారం మండలంలోని కె.వెంకటాపురం, బుర్రకుంట, కరివేముల, కప్పట్రాళ్ల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలకు అభివాదం చేస్తూ సీఎం జగనన్న మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ ఐదేళ్లుగా ప్రజలందరికీ మంచి చేసిన జగనన్నను మరోసారి సీఎంగా గెలిపించాలని అభ్యర్థించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. నాయకులు కోట్ల చక్రపాణిరెడ్డి, జెడ్పీటీసీ రామకృష్ణ, మండల కన్వీనర్ తపాల శ్రీను, కో–కన్వీనర్ కబీర్‌దాసు, కె.వెంకటాపురం సర్పంచ్ పద్మావతమ్మ, దివాకర్‌నాయుడు, నారాయణరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నిజాల్‌రెడ్డి, ప్రేమనాథ్‌రెడ్డి, ఉమాంబ, ఎల్.కె.శ్రీను, శంకరయ్య, ఓబులేష్, రామాంజిని పాల్గొన్నారు.



బుర్రకుంట గ్రామంలో విరూపాక్షికి స్వాగతం పలుకుతున్న మహిళలు

నేడు విరూపాక్షి పర్యటన

హొళగుంద: వైఎస్సార్‌సీపీ ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి చిప్పగిరి బుసినే విరూపాక్షి మంగళవారం మండల కేంద్రం హొళగుందతో పాటు హెబ్బటం గ్రామంలో పర్యటిస్తారని పార్టీ మండల కన్వీనర్ షఫివుల్లా సోమవారం తెలిపారు. ఆయనతో పాటు జేసీ జిల్లా కో ఆర్డినేటర్ తెర్నెకల్ సురేంద్రరెడ్డి, బళ్లారి మాజీ డిప్యూటీ మేయర్ శశికళ, సౌమ్యరెడ్డి తదితరులు పాల్గొంటారన్నారు. సాయంత్రం హొళగుంద బస్టాండులో రోడ్‌షో ఉంటుందని చెప్పారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక

చిప్పగిరి: మండలంలోని ఏరూరు గ్రామానికి చెందిన చిప్పగిరి మాజీ ఎంపీపీ భీమలింగప్ప చౌదరి అనుచరులు 25 టీడీపీ కుటుంబాలు సోమవారం ఆలూరు నియోజకవర్గ నాయకులు మల్లికార్జున చౌదరి ఆధ్వర్యంలో ఏరూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి బుసినే విరూపాక్షి కండువా కప్పి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. కన్వీనర్ మారయ్య, రావూరి శివన్న, ధనుంజయ్య,రమేష్,వెంకటేష్,సురేష్,బెల్లం శ్రీరాములు,రాజన్‌రెడ్డి పాల్గొన్నారు.



రామాపురంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఈరన్న

వైఎస్సార్‌సీపీలో చేరిక

తుగ్గలి : టీడీపీలో నిరాదరణకు గురై విసిగివేసారి వైఎస్సార్‌సీపీలో చేరామని పలువురు నాయకులు వెల్లడించారు. సోమవారం ఆర్ కొట్టాలలో టీడీపీకి చెందిన సయ్యద్ పెద్ద మస్తాన్, చిన్నమస్తాన్, షఫి, వలి, నూర్‌బాషా, రాజాసాహెబ్, రామాపురంలో ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఈరన్న, గంపల ప్రసాద్, నాగేష్, భీమన్న, సత్యనారాయణ, అశోక్, కృష్ణ, లింగన్న, పరమేష్ కుటుంబాలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి పార్టీ మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్‌యాదవ్, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జగన్నాథరెడ్డి, ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి కోడలు రమ్యరెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆర్‌కొట్టాల, రామాపురం, చిన్నజొన్నగిరిలో పార్టీ నాయకులు ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవి, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పార్టీ రాష్ట్ర నాయకులు రాజులపల్లి నాగేంద్రారెడ్డి, సర్పంచ్ లడ్డు కమాల్‌బాషా, ఎంపీటీసీ సభ్యురాలు పుష్పావతి, వెంకటేశ్వర్లు, గోవిందరాజులు, గంగాధర, హుసేన్ బాషా, ఓబులేసు, రామాంజినేయులు, హుసేన్‌పీరా పాల్గొన్నారు.



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి

మద్దికెర : మండల పరిధిలోని హంప గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన 13 మంది టీడీపీ కార్యకర్తలు ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సమక్షంలో పత్తికొండలో వైఎస్సార్‌సీపీ నాయకులు శివారెడ్డి, బషీర్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో ఉసేని, చిన్న వుశేని, రమేష్, శేఖర్, మహి, నాగరాజు, అంజి, ఏలియా, రామాంజి, కిష్టన్న, చిటిటబాబు, శాంతన్న, నాగరాజు ఉన్నారు.

హోం ఓటింగ్‌కు శ్రీకారం



హులేబీడులో హోం ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకుంటున్న వృద్ధురాలు

ఆలూరు రూరల్: ఈ నెల 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఆలూరు నియోజకవర్గంలో తొలి ఓటు పడింది. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలనే లక్ష్యంతో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నియోజకవర్గ యంత్రాంగం హోం ఓటింగ్ ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. సోమవారం మండలంలోని హులేబీడు గ్రామానికి చెందిన 85 ఏళ్ల వృద్ధురాలు హోం ఓటింగ్ ద్వారా తన ఓటు హక్కును వినియోగించుకుంది. ఈ విధానానికి 228 మంది ఓటర్లను అధికారులు అర్హులుగా ప్రకటించారు. వీరితో ఓటు వేయించేందుకు 10 టీంలను ఏర్పాటు చేశారు. ప్రతి టీంలో ముగ్గురు అధికారులతో పాటు ఒక వీడియో గ్రాఫర్ ఉంటారు. మంగళవారం సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ ఉంటుందని అధికారులు తెలిపారు. మొదటి రోజు 63 శాతం హోం ఓటింగ్ జరిగినట్లు ఆలూరు అసెంబ్లీ ఎన్నికల అధికారి రామునాయక్ తెలిపారు. 228 మందికి గాను 143 మందితో ఓటు వేయించామని చెప్పారు.

ప్రారంభమైన హోమ్ ఓటింగ్

వెల్దుర్తి(కృష్ణగిరి): వెల్దుర్తి మండలంలో హోమ్ ఓటింగ్ సోమవారం ప్రారంభమైంది. మండల వ్యాప్తంగా హోమ్ ఓటింగ్‌కు 12 మంది దరఖాస్తు చేసుకోగా సోమవారం 8 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని సెక్టోరియల్ ఆఫీసర్ రవినాయక్ తెలిపారు.

కృష్ణగిరి: కృష్ణగిరి మండలంలో 8మంది దరఖాస్తు చేసుకోగా అందరి హోం ఓటింగ్ పూర్తి చేసినట్లు తహసీల్దార్ అనురాధ తెలిపారు.

పండుటాకులకు ఇంటి వద్దే ఓటింగ్

తుగ్గలి : ఎన్నికల సంఘం మొదటిసారిగా 85ఏళ్లు దాటిన వయోవృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి ఇంటి వద్దే ఓటు వేసే అవకాశాన్ని కల్పించింది. మండలంలో 24 మంది వయోవృద్ధులు, దివ్యాంగ ఓటర్లు హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకోగా సోమవారం 15 మంది తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.

ఇంటి వద్దే ఓటు హక్కు

మద్దికెర : మండలంలోని ఆయా గ్రామాలలోని 26 మంది తమ ఓటు హక్కును ఇంటి వద్ద వినియోగించుకోడానికి ఎలక్షన్ కమిషన్‌కు దరఖాస్తు చేసుకోగా సోమవారం 11 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారని అధికారులు తెలిపారు.



ఏరూరులో పార్టీలో చేరిన వారితో బుసినే విరూపాక్షి

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభం



ఆలూరు ప్రభుత్వ బాలుర పాఠశాల–2లో బారులుదీరిన ఉద్యోగులు

ఆలూరు: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలోనున్న ప్రభుత్వ బాలుర హైస్కూల్–2లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ సోమవారం ఆలస్యంగా ప్రారంభమైంది. నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సంబంధించిన ఉద్యోగులే కాకుండా నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు తదితర జిల్లాలకు చెందిన అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవడానికి దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 1,453 మందితో జాబితాను రూపొందించారు. ఉదయం 8.50 గంటలకు ప్రారంభం కావలసిన పోలింగ్ ప్రక్రియ 9.45 గంటలకు ప్రారంభంకావడంతో సదరు ప్రాంతాలకు నుంచి తరలి వచ్చిన ఉద్యోగులు బారులుదీరారు. ఉద్యోగులకు సౌకర్యాలు కల్పించామని నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి.రామునాయక్ తెలిపారు. తొలి రోజు 374 మంది ఓటు వేయగా 27శాతం నమోదైందని, 7, 8వ తేదీల్లో కూడా ఓటు హక్కును వినియోగించుకోవచ్చని ఆర్‌ఓ చెప్పారు. కర్నూలు జిల్లా ట్రైనీ కలెక్టర్ చల్లా కల్యాణి పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పరిశీలించారు. ఏఆర్‌ఓ చంద్రశేఖరయ్య, ఆలూరు సీఐ బి.వెంకటేశ్వర్లు, డీటీ రజనీకాంత్‌రెడ్డి, ఎన్నికల డీటీ గుండాలనాయక్, సీనియర్ అసిస్టెంట్ బసన్నగౌడ , ఆలూరు ఎస్‌ఐ ఓబులేసు ఉన్నారు.

సంక్షేమ పాలనకు మళ్లీ పట్టం కట్టండి



మహిళను ఓట్లు అభ్యర్థిస్తున్న ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి



బురుజులలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

కృష్ణగిరి: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే, అభివృద్ధి మరింత జరగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మరోసారి పట్టం కట్టాలని ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి కోరారు. మండల పరిధిలోని కటారుకొండ గ్రామంలో సోమవారం పార్టీ మండల కన్వీనర్ ఆర్బీ వెంకట్రాముడు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ మురళీధర్ రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మాధవరావు, జయరామిరెడ్డి, రామచంద్రుడు, వెంకటేశ్వరరెడ్డి, నగరిశివ, గోకుల్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

మద్దికెర : మండ పరిధిలోని బురుజుల గ్రామంలో జెడ్పీటీసీ మురళీధర్‌రెడ్డి, నాయకులు శివారెడ్డి ఇంటింటికి తిరిగి తమ అమూల్యమైన రెండు ఓట్లు వైఎస్సార్‌సీపీకి వేసి ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవి, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించాలని కోరారు.



మద్దికెరలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కార్యక్రమంలో ఐడీసీ డైరెక్టర్ వెంకటేశులు, సొసైటీ అధ్యక్షుడు సుబ్బయ్య, నాయకులు జయభరత్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, తాలూరి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండల కేంద్రంలో ఎంపీపీ అనిత, తేజస్విని ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో ఎంపీపీ మల్లికార్జున, ఎంపీటీసీలు రామకృష్ణ, ఆంజనేయులు, నాయకులు శ్రీనివాసులు, కృష్ణ, రామాంజులు పాల్గొన్నారు.

సమావేశమని పిలిచి టీడీపీ కండువా వేశారు



కండువాలు కప్పుకున్న రత్నపల్లె వాసులు

వెల్దుర్తి(కృష్ణగిరి): వెల్దుర్తి మండల టీడీపీ నాయకులు తమను సమావేశానికి అని పిలిచి, ఎమ్మెల్యే అభ్యర్థి వద్దకు పిలుచుకువెళ్లి బలవంతంగా టీడీపీ కండువా కప్పారని, విధిలేని పరిస్థితులలో ఆ సమయంలో మిన్నకుండాల్సి వచ్చిందని రత్నపల్లెకు చెందిన పలు కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేశాయి. 24గంటల్లోపే వారు తిరిగి వైఎస్సార్‌సీపీ కండువా కప్పుకున్నారు. ఆదివారం రత్నపల్లెకు చెందిన దాదాపు 10 కుటుంబాల వారిని టీడీపీ అభ్యర్థి కేఈ శ్యాంబాబు, వెల్దుర్తి టీడీపీ మండల అధ్యక్షుడు బలరాం గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పి, వారి అనుబంధ మీడియాలో 30 కుటుంబాలు పార్టీలో చేరినట్లు హల్‌చేశారు. ఇది జీర్ణించుకోలేని ఆయా కుటుంబాల యువకులు పులికుంట శ్రీరాముడు, రామాంజనేయులు, రాజు, ఎల్లరాజు, మౌలాలి, రాజు, రంగన్న, అంజి, చంటి, అనిల్, నాగరాజు, మధు, మోహన్ తదితరులు సోమవారం తమ గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు రమణారెడ్డి, మల్లికార్జున, భాస్కర్‌రెడ్డి, రవి, శ్రీను, లింగమూర్తిలతో కలిసి వైఎస్సార్‌సీపీ కార్యాలయానికి చేరుకున్నారు. కంగాటి రామ్మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు బొమ్మన రవిరెడ్డి, సచివాలయ కన్వీనర్ల మండల ఇన్‌చార్జ్ సమీర్ కుమార్ రెడ్డి, శ్రీరాంరెడ్డిల ఆధ్వర్యంలో తిరిగి వైఎస్సార్‌సీపీ కండువాలు కప్పుకున్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు.. అభివృద్ధికి చోటు

ఆలూరు రూరల్: ఆలూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షి అఖండ మెజారిటీతో గెలవాలని.. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రెండో సారి సీఎం కావాలని కోరుకుంటూ మండలంలోని అరికెర గ్రామానికి చెందిన వైఎస్సార్ యూత్ సభ్యులు నరసన్న, రామలింగా,ధనుంజయ సోమవారం ఆలూరు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేశారు.

ఆస్పరి: వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి అయిన మా నాన్న బుసినే విరూపాక్షిని గెలిపించాలని ఆయన కుమారుడు బుసినే లక్ష్మీనారాయణ కోరారు. సోమవారం మండలంలోని బైలుపత్తికొండ, గార్లపెంట, దొడగొండ గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు వెంకటేష్, సుంకన్న, ఉల్తెప్పతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పథకాలు గురించి వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ప్రతి ఇంటికి మేలు జరగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలుపించుకోవాలని కోరారు.

చిప్పగిరి: విరూపాక్షికి మద్దతుగా వైఎస్సార్‌సీపీ మండల నాయకలు చిప్పగిరి, ఏరూరు గ్రామాల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ముఖ్యమంత్రి జగనన్నను గెలిపించుకోవాలన్నారు. పార్టీ కన్వీనర్ మారయ్య,కోకన్వీనర్ సత్తి రెడ్డి, రామాంజినమ్మ,ప్రేమ్‌కుమార్,సేనాపతి,లాల్ స్వామి,సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

ఆలూరు: ఫ్యాన్ గుర్తుకు ఓటు.. అభివృద్ధికి చోటు అని ఆలూరు సింగిల్‌విండో మాజీ చైర్‌పర్సన్ సౌమ్యారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని పెద్దహోతూరు, మరకట్టు, మూసానపల్లి తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా విరూపాక్షి, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించాలని అభ్యర్థించారు. అనంతరం గ్రామ సమీపంలో ఉపాధి హామీ కూలీలతో కలసి మట్టి పనిచేశారు. కమ్మరచేడు గ్రామ సర్పంచ్ సునీత, గ్రామ నాయకుడు మల్లికార్జునరెడ్డి, మొలగవెల్లి గ్రామంలో తిక్కన్న, దివ్యాంగుల సంఘం మండల నాయకుడు రామాంజనేయులు, హత్తిబెళగళ్ మాజీ ఎంపీటీసీ సభ్యుడు నాగేంద్ర, పెద్దహోతూరు ఎంపీటీసీ సభ్యురాలు దేవరాజ్, చౌడమ్మ, రంగస్వామి, మునెప్ప, వీరేష్ ఎన్నికల ప్రచారం నిర్వహించి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

హొళగుంద: వైఎస్సార్‌సీపీ ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరూపాక్షిని ఫ్యాను గుర్తుకు ఓటేసి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు సోమవారం పలు గ్రామాల్లో ప్రచారం చేశారు. ఎల్లార్తి, హొళగుంద, మార్లమడికి తదితర గ్రామాలలో పార్టీ నాయకులు ఏస్కే గిరి, సర్దార్, బాషా, చంద్ర, మండల కన్వీనర్ షఫీవుల్లా, ఈశా, షెక్షావలి, హనుమయ్య, మజ్జిగ సిద్దయ్య, పంపాపతి ప్రచారం చేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

హాలహర్వి: సీఎం జగనన్నకు ఓటు వేస్తే అభివృద్ధికి ఓటు వేసినట్లేనని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రామిరెడ్డి, కో–కన్వీనర్ మల్లికార్జున అన్నారు. సోమవారం మండలకేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి విరూపాక్షిని గెలిపించాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని కోరారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విడుదల చేసిన నూతన మేనిఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. నమూనా ఈవీఎం మిషన్‌లో ఫ్యాన్ గుర్తును చూపుతూ ఓటు వేయాలని ఓటర్లకు అవగాహన కల్పించారు.



రోగులకు పండ్లు,బ్రెడ్లు పంపిణీ చేస్తున్న అరికెర వైఎస్సార్ యూత్ సభ్యులు



దొడగొండలో ప్రభుత్వ పథకాలు గురించి వివరిస్తున్న బుసినె లక్ష్మీనారాయణ

నేడు ఎన్నికల ప్రచారం

కృష్ణగిరి: మండల పరిధిలోని పులిచెర్ల, తాపలకొత్తూరు గ్రామాలలో మంగళవారం ఉదయం, ఆలంకొండ గ్రామంలో సాయంత్రం ఎంపీపీ కంగాటి వెంకట్రామిరెడ్డి, జెడ్పీటీసీ కేఈ సుభాషిణి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆర్బీ వెంకట్రాముడు తెలిపారు.